RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 82 పేజీలు - 08 బుధవారం 18 ఫిబ్రవరి 2026

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు స్నేహితుల దుర్మరణం

**తొలి అక్షరం/పాడేరు, ఫిబ్రవరి 17:** జాతరకు వెళ్లి తిరిగివస్తుండగా జరిగిన ప్రమాదం ముగ్గురు స్నేహితులను బలి తీసుకుంది. ఈ ఘటన వంతలగుమ్మి సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గెమ్మెలి రమేశ్ (22), సిదరి శ్రీధర్ పౌలు (17), రేగం సూర్యప్రకాష్(21) ముగ్గురు స్నేహితులు. శివరాత్రి సందర్భంగా హుకుంపేట మండలంలో జరిగిన మత్స్యగుండం జాతరకు వెళ్లారు. అనంతరం తిరిగి తమ స్వగ్రామాలకు వస్తుండగా వంతలగుమ్మి సమీపంలోని మలుపు వద్ద వీరి ద్విచక్రవాహనం వేగంగా వస్తూ రెండు విద్యుత్ స్తంభాల మధ్యలోనుంచి వెళ్లి ఓ ఇంటి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే ఇద్దరు చనిపోగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు . ఈ ప్రమాదంపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తొలి అక్షరం/అమరావతి ఫిబ్రవరి 17:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పట్నానికి చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆమె విశాఖ నేవల్ ఎయిర్ స్టేషన్ డేగాకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వాగతం పలికారు.విశాఖపట్నంలో జరుగనున్న మిగతా2లో...

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

**• ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ**

**తొలి అక్షరం/ముంబై,ఫిబ్రవరి 17:** భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని మిగతా2లో...





## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

**వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా**

**కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 17:** నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న మిగతా2లో...

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార మిగతా2లో...

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్






**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, మిగతా2లో...

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

**• 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం • చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక • తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఫిబ్రవరి17:** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. మిగతా2లో...



## జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

- పరీక్షకు హాజరైన 318 మంది విద్యార్థులు
- 100పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు
- 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు
- అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, 17:** దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మిగతా2లో...

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

**మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక**

**అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం**

**యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక**

**ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ**

**నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు**

**హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 17:** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మిగతా2లో...




## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

**ఇంటర్నెట్ వాడడానికి నిషేధం**

**కోర్టుక పాస్ పోర్టు సరెండర్**

**విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 17:** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. మిగతా2లో...

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**• 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు • తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల • కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని • ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ మిగతా2లో...

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్–బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో–వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణి క్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహిఒచడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యా ర్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. క్రీడాకారు లకు ఎప్పటి కప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంట ర్ ద్వారా 24 గంటల సమాచా రాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు.

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి టైగర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి' గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకు ంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళతెలంగాణలోపుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన, కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఎఎస్, ఎంజెపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ( ఐఎఫ్ఆర్)లో పాల్గొనేందుకు ఆమె విశాఖకు చేరుకున్నారు. రేపు జరుగనున్న కార్యక్రమంలో ఏపీ సీఎం నాయుడుతో పాటు రాష్ట్ర గవర్నర్, డిప్యూటీ సీఎం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ తదితరులు హాజరు కానున్నారు.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

(మొదటి పేజీ తరువాయి)

స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9,కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 17:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్టాల్ర నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

- అభివృద్ధికి కట్టుబడి ఉంటాం
- నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్
- లక్కీ డ్రాలో వరించిన అదృష్టం..ఛైర్మన్‌గా తూనం శ్రవణ్,వైస్ ఛైర్మన్‌గా సోమ రజిని రాజశేఖర్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఫిబ్రవరి17:** ఉత్కంఠకు తెరపడింది.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ పీఠాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన పరోక్ష ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత, హైడ్రామా మధ్య కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మున్సిపల్ ఛైర్మన్‌గా తూనం శ్రవణ్ కుమార్, వైస్ ఛైర్మన్‌గా సోమ రజిని రాజశేఖర్ ఎన్నికయ్యారు. **హోరాహోరీ పోరు.. లక్కీ డ్రాతో తేలిన ఫలితం:** తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులు ఉండగా, ఫిబ్రవరి 13న వెలువడిన ఫలితాల్లో బిఆర్ఎస్ 9 వార్డులను, కాంగ్రెస్ 7 వార్డులను గెలుచుకున్నాయి. అయితే, ఎక్స్అఫీషియో ఓట్ల చేరికతో సమీకరణాలు మారాయి.కాంగ్రెస్ వైపు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల ఓట్లు తోడవడంతో ఇరు పార్టీల బలం సమానమైంది. ఇరు వర్గాలు పట్టుబట్టడంతో ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం 'లక్కీ డ్రా' నిర్వహించారు. ఈ లాటరీలో అదృష్టం కాంగ్రెస్‌ను వరించడంతో తూనం శ్రవణ్ ఛైర్మన్‌గా గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. **ఉద్రిక్తత మధ్య ఎన్నిక:** ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో మున్సిపల్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. భారీ భద్రత మధ్య నూతన పాలకవర్గంతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. **అభివృద్ధికి కట్టుబడి ఉంటాం: నూతన ఛైర్మన్** ఎన్నిక అనంతరం ఛైర్మన్ తూనం శ్రవణ్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని వైస్ ఛైర్మన్ సోమ రజిని పేర్కొన్నారు.ఈ విజయం కార్యకర్తల కృషి, ప్రజల ఆశీర్వాదమేనని వారు కొనియాడారు.

# విద్యార్థులకు పాఠ్యాంశాలను ఇన్నోవేటివ్‌గా బోధించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని జడ్పీ,ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్,విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని,ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆరు మరియు పదో తరగతుల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు అడిగారు.'లెట్స్ ఎన్ రిచ్ ఇంగ్లీష్' పాఠ్యాంశ బోధనను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు.ప్రాథమిక పాఠశాలలో కూడా అన్ని తరగతులను పరిశీలించిన కలెక్టర్, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంటగది మరియు మరుగుదొడ్ల నిర్మాణ స్థితిని పరిశీలించారు. అసంపూర్తిగా,నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ,వాటి వివరాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు.క్లాస్‌రూమ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థులను బయట కూర్చోబెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ,అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఈవో ఎల్. వి.గిరి రాజ్ గౌడ్,తహసిల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీవో గుండె బాబు,ఎంఈఓ శ్రీధర్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రాంతి హైస్కూల్లో ఘనంగా శ్రీరాముల జనతన్ పుట్టినరోజు వేడుకలు

● పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్









**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో శ్రీరాముల జనతన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థి, మిత్రుల తో పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల తో క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జనతన్ తల్లిదండ్రులు శ్రీరాముల స్రవంతి- నాగేశ్వర్ లతో పాటు చంద్రుగొండ గ్రామం సర్పంచ్ బక్కి కవిత -అశోకులు కూడా పాల్గొని చి" జనతవ్ ను ఆశీర్వదించడం జరిగింది. క్రాంతి హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం జరిగింది.

# జేఈఈ మెయన్ 2026 ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఫిబ్రవరి 16న రోజున విడుదలైన జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో హన్మకొండ మోషన్ జూనియర్ కాలేజీ (కోటా, రాజస్థాన్) విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని మోషన్ జూనియర్ కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.సిహెచ్. దేవాన్ష 99.25 పర్సంటైల్ (260310107667),బిట్ల హాసిని 96 పర్సంటైల్ (260310072064), పలికా శ్రీవర్ధిత 92.28 పర్సంటైల్ (260310306294),అక్కెనపెల్లి నిహారిక 91.62 పర్సంటైల్ (260310161531)ఇమ్మడి శరణ్య 90.84 పర్సంటైల్ (260310048868),చిరుమళ్ల భార్గవి 90.47 పర్సంటైల్ (260310577200) సాధించినట్లు తెలిపారు.ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కోటా రాజస్థాన్ మోషన్ హెడ్ సెంటర్ నుండి వచ్చిన కోటా సీనియర్ ఫాకల్టీ,కోటా మెటీరియల్,కోటా ప్రోగ్రాం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు.ఈ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,ఈ విజయానికి అంకితభావంతో కృషి చేసిన అధ్యాపకులకు, ప్రిన్సిపాల్,తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్,ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, హన్మకొండ బ్రాంచ్ హెడ్ మారపెల్లి సమ్మయ్య,కోటా అధ్యాపకులు అనూప్ కుమార్,సురేందర్ సాహు, మిథున్,ప్రదీప్ పాఠక్,ఇంటర్ ఫాకల్టీ శ్రీనివాస్ రెడ్డి,సరోత్తం రెడ్డి,లడేగే రమేష్ కాలేజీ సిబ్బంది శనిగరపు సుమన్,తాళ్లపెల్లి రమేష్ గౌడ్,మండల రాజు,లక్ష్మణ్, అరుణ,ఉమ,స్పందన,మధు,కడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన భారతి విద్యాలయం చింత నెక్కొండలో 38వ,వార్షిక దినోత్సవం

● పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్





**తొలి అక్షరం/పర్వతగిరి ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని చింత నెక్కొండ లోని విజ్ఞాన భారతి విద్యాలయంలో 38వ, వార్షిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల వార్షిక దినోత్సవం లో భాగంగా విద్యార్థిని,విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు అలరించడం జరిగింది . విద్యార్థినీ విద్యార్థులను మరియు విద్యార్థి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒయాసిస్ స్కూల్ (నిసా) అధ్యక్షులు,యాజమాన్యం డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి,మరియు బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ కరెస్పాండెంట్ వెంకటేశ్వర్లు,చింత నెక్కొన్న సర్పంచ్ గాడిదల కుమారస్వామి, ఉప సర్పంచ్ కవిత, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థి,విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సర్వతో ముఖాభివృద్ధి పాటుపడుతూ విద్యతో పాటు పాఠశాలలో అనేక క్లబ్బులు విద్యార్థుల చే నిర్వహించబడుతున్నాయని,విద్యార్థి తల్లిదండ్రులకు సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ఇకముందు విజ్ఞాన భారతి విద్యాలయంలో ముందస్తు విద్యా సంవత్సరాలను ప్రారంభించడంతో పాటు ప్రస్తుతం ఉన్న పదవ తరగతి విద్యార్థులు 580 మార్కులతో మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో రాణిస్తారని సభా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/మేడిపల్లి ఫిబ్రవరి 17:** మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సుధీర్ రెడ్డి స్వగ్రామమైన ప్రతాపసింగారంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పదవిలో కొనసాగిన కాలంలో చేసిన సేవలను కొనియాడారు.

# జేఈఈ మెయిన్స్‌లో విజన్ విద్యార్థుల ప్రతిభ



**తొలి అక్షరం/మేడిపల్లి/ఫిబ్రవరి 17:** జేఈఈ మెయిన్స్ 2026 (సెషన్-1)లో విజన్ జూనియర్ కళాశాల (ఉప్పల్ డిపో) విద్యార్థులు జాతీయ స్థాయి విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా జరిగిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో, కళాశాల విద్యార్థులు ఎ.కణిక్ వర్ధన్ (99.132+), ఎస్.సౌర్య (89.29%+) ఇతర విద్యార్థులు (87.01%+) అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో అర్హత సాధించారు. ఎన్ఐటిలు, ట్రిబుల్ ఐటీలు మరియు అగ్రశ్రేణి బ్రాంచ్‌లలో సీట్లు పొందడంతో పాటు ఐఐటీ ఎంట్రన్స్ జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కూడా అద్భుతంగా అర్హత సాధించారు.ఈ నేపథ్యంలో మంగళవారం కళాశాల విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ భావన రిషి మాట్లాడుతూ, "ఈ ఫలితాలు మా విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల మరియు వారి లక్ష్యాలను సాధించడంలో చూపిన అంకితభావానికి ప్రతీక అని అన్నారు.ఈ విజయానికి కృషి చేసిన మా బోధనా బృందానికి ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలే మా లక్ష్యం అన్నారు.కళాశాల బోధనా సిబ్బంది కృషి, ప్రిన్సిపాల్ రమాకాంత్, వైస్ ప్రిన్సిపాల్ సుమతి మద్దతుతో విద్యార్థులు అంకితభావంతో విజయం సాధించారని డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# నిజాంపేట్‌లో కనకదుర్గమ్మ వైభవం

మూడు రోజులపాటు భక్తి పరవశం

ప్రత్యేక పూజలు, మహా అన్నదానంతో దివ్య వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 17:** నిజాంపేట్: భక్తి, శ్రద్ధల సమ్మేళనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఫిబ్రవరి 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు వైభవమైన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆధ్యాత్మిక వేడుకలు భక్తుల హృదయాలను భక్తి తరంగాల్లో ముంచెత్తనున్నాయి.అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా జరుగనున్నాయి. ప్రతిరోజూ నిర్వహించబడే మంగళహారతి కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలోకి తీసుకెళ్లనుంది. విచ్చేసే భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేసి అమ్మవారి ప్రసాదాన్ని అందించనున్నారు.ఈ దివ్య కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు భక్తులను ఆహ్వానిస్తున్నారు.

## కంఠమహేశ్వరుని పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరెడ్డికి ఆహ్వానం

**- గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కుమారస్వామి గౌడ్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా మండల పరిధిలో దీక్షకుంట గ్రామంలోని గౌడ కుల దైవంమైన కంఠమ హేశ్వర స్వామి పండుగ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవ రెడ్డి నీ తన నివాసంలో కలిసి ముఖ్య అతిథిగా ఆహ్వానించి, కంఠమహేశ్వర స్వామి పండుగ పత్రిక ని అందించిన గౌడకుల సంఘం గౌరవ అధ్యక్షులు మెరుగు కుమారస్వామి గౌడ్, మరియు గౌడ సంఘం అధ్యక్షుడు పులి నవీన్ గౌడ్, మరియు దీక్షకుశీట్ల గ్రామ సర్పంచ్ జామండ్ల భూలక్ష్మి (రంజిత్ ) ఈ కార్యక్రమములో గౌడ సంఘం మెంబర్లు బండారి భిక్షపతి గౌడ్ , కొయ్యాడ ప్రశాంత్ గౌడ్ , వడ్లకొండ శ్రీను గౌడ్ , గంధం సత్యం గౌడ్ , మెరుగు యకంబ్రం గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు






**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 17:** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది అలాగే ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ ఈడెం రాధా శ్రీనివాస్ కూనూరు సాయికుమార్ గొలుసుల సత్తి మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి అమీర్ మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి జిల్లా నాయకులు బద్దుల రమేష్ మందడి సాగర్ రెడ్డి పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య నాయకులు చొప్పరి నరసింహ గంగుల రాఘవరెడ్డి జెట్టి శివప్రసాద్ వంగాల యాదయ్య బొడ్డుపల్లి రాజు బై కాని మహేష్ బొలుగుల కృష్ణ నల్ల సైదులు ఎండి మోసబ్ బాసాని రాజు కొండగడప చింటూ రాస వెంకటేశ్వర్లు గర్దాస్ కరుణాకర్ పోలేపాక కృష్ణ లక్ష్మయ్య లింగస్వామి వర్కల రమేష్ గట్టు శేఖర్ రేముడాల వెంకన్న మెడబోయిన నరేష్ పోషబోయిన రాజు భరత్ నరసింహ శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## ఉద్యమ రథసారథి, తెలంగాణ సాధకుడు, తెలంగాణ జాతిపిత

**- ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సంగని సూరన్న ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న,మాజీ వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్,మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, బండ సత్యనారాయణ రెడ్డి,కారింగుల సురేష్ గౌడ్,దాసరి శ్రీనివాస్, రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ మాదాసు రవి,దేవానబోయిన విరభద్రం,జల్లే సుదర్శన్,గడ్డం సురేష్,మారంపల్లి కొమ్ములు, సింగారపు భాస్కర్, ఊళ్లేరావు ప్రభాకర్, చేవ్వా రాజ్ కుమార్,రాజశేఖర్, చార్ల సుధీర్ రెడ్డి, ఆకులపల్లి నరేష్, నరేందర్, రేగుల అశోక్, మాతంగి కిషోర్,యాకంబ్రం, మాతంగి రాజు,చెల్పూరి దయాకర్,కత్తుల సదానందం, వద్దే సురేష్,కూరపాటి నగేష్, చరణ్,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత జన్మదిన వేడుకలు

**గులాబీ దళపతి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు... లకావత్ గిరిబాబు**

**తెలంగాణ అస్తిత్వ శిఖరం.. స్వరాష్ట్ర సాధకుడు కేసిఆర్ ... బానోత్ మంజుల మదన్ లాల్**



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 17:** ఏన్కూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగింది. కాలం పరీక్షించిన ఆయన సంకల్పం చెదరలేదు, విమర్శలు ఎదురైన ఆయన ధైర్యం సడలలేదు, ప్రజల నమ్మకమే ఆయుధంగా తెలంగాణ కోసం నడిచిన నాయకుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది అది బంగారు తెలంగాణగా మారుతుందని నమ్మిండు. ఉక్కు సంకల్పం కలిగిన ఒక్కడే కేసీఆర్ ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి దేశానికే తలమానికంగా నిలిపిన వీరుడు ధీరుడు సూర్యుడు కేసీఆర్. ఉద్యమ కెరటమై ఎగిసే పరిపాలనలో నీటిగా నిలిచి తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన దిశాలి బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సమ్మయ్య గౌడ్

- కాట్రపల్లిలో పరామర్శలు రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 17:** (కేసముద్రం మండలం):కాట్రపల్లిఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వం చాటారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన జినుకుల సోమయ్య అనారోగ్యంతో మరణించగా, నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే మంగళవారం ఆయన ఇరు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జినుకుల సోమయ్య కుటుంబానికి రూ. 2500 ఆర్థిక సహాయం మరియు 50 కేజీల బియ్యం, నడిగడ్డ వెంకటయ్య కుటుంబానికి రూ. 2000 ఆర్థిక సహాయం మరియు 50 కేజీల బియ్యం అందజేశారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి సహాయం అందించడం ఆయన సేవా తపనను ప్రతిబింబిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నాయకుడు దసరా నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా కష్టం వచ్చిన వెంటనే స్పందించి అండగా నిలుస్తున్న సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహించడం యువతకు ఆదర్శమని గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రాకేష్ రెడ్డి, యాకాంబరం, పుట్ట ప్రభాకర్ గౌడ్, చీకటి ప్రశాంత్ గౌడ్, మహేష్, సురేష్, రాజేష్, శ్రావణ్, వెంకన్న, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## జేఈఈ మెయిన్ సెషన్1లో వైబ్రెంట్ విద్యాసంస్థల విజయదుందుభి

- విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఫిబ్రవరి 16వ తేదిన విడుదల చేసిన ఈ ఈ మెయిన్ సెషన్1 ఫలితాలలో వైబ్రెంట్ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు సచ్కల్స 99.99 పర్సంటైల్, డి. హెమంత్ 99.24 పర్సంటైల్ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అకాడమి డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కోటా రాజస్తాన్ విద్యాసంస్థ అయినటువంటి వైబ్రెంట్ అకాడమి వరంగల్ మహానగరంలో స్థాపించి కోటా ప్యాకల్టీచే విద్యాభోదన,కోటా డైరెక్టర్స్ పర్యవేక్షణలో తయారుచేయబడిన స్టడీ మెటిరియల్,మైక్రో షెడ్యూల్స్ తో కూడినటువంటి ప్రాక్టీస్ పేపర్స్,కోటా ప్యాకల్టీస్ తో ప్రతి సబ్జెక్టుపై సందేహ నివృత్తి తరగతులు, రెగ్యూలర్ గా వీకెండ్ ఎగ్జామ్స్ మేయిన్స్, అడ్వాన్స్ నిర్వహించడం. ఏ విద్యాసంస్థలకు లేనటువంటి విధంగా విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపకశక్తికి యోగా,మెడిటేషన్ తరగతులు నిర్వహించి వారిని ఉన్నతస్థాయికి చేర్చడం వలన రెండు సంవత్సరాల తరగతి విద్య బోధన ఫలితంగా ఈ ఫలితాలు సాధించడం జరిగిందని,వీరితో పాటుగా పెద్దపల్లి చరణ్ తేజ 96.81 పర్సంటైల్, కొండమల్ల రామ్చరణ్ 94.94 పర్సంటైల్, సోలేంక సిద్దార్థ 94.35 పర్సంటైల్, జ్ఞానశ్రీ 93.46 పర్సంటైల్, వెల్దండి సాయిచంద్ర 92.25 పర్సంటైల్ మరియు 48 మంది విద్యార్థులకు 90.00 పర్సంటైల్ పైగా సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషుకుమార్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన ధైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 17:** తెలంగాణ లో మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా వేములవాడ మునిసిపల్ ఛైర్మన్ గా ఎన్నికైన పుల్కం రాజు కి , వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన నరాల శేఖర్ కి శుభాకాంక్షలు మునిసిపల్ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశంతో లి వేములవాడ కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రచారం లో పాల్గొని మునిసిపాలిటీ కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందిలి ఇలాంటి ఎన్నో విజయాలు కాంగ్రెస్ పార్టీ సాధించాలని ఎన్నికైన పాలకవర్గం మునిసిపాలిటీ ల అభివృద్ధి కోసం పనిచేయాలని కోరిన ధైద రవీందర్ - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## అభయ ఆంజనేయుని సన్నిధిలో 'అపర అన్నపూర్ణలు': నీరజరమా భక్తి సేవా

- ప్రతి మంగళ, శనివారాల్లో స్వయంగా పులిహోర కలుపుతూ ప్రసాద పరిమళం పంచుతున్న మహిళా మణులు
- ప్రచారం కోరకుండా.. భక్తుల ఆనందమే లక్ష్యంగా సాగుతున్న నిస్వార్థ సేవ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 17:** నిజాంపేట్:భక్తి అనేది కేవలం ప్రార్థనలో కాదు, సేవలోనూ ప్రత్యక్షమవుతుందని నిరూపిస్తున్నారు నిజాంపేట్‌కు చెందిన నీరజ, రమా. స్థానిక శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రతి మంగళవారం, శనివారం వేకువజామునే వీరి సేవ ప్రారంభమవుతుంది. సూర్యుడు ఉదయించేలోపే ఆలయానికి చేరుకుని, స్వామివారికి ప్రీతిపాత్రమైన పులిహోరను స్వయంగా సిద్ధం చేసి, పెద్ద పాత్రల్లో భక్తి భావంతో కలుపుతూ ఉండటం అక్కడికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోంది. ప్రతి మంగళ, శనివారాల్లో వీరు తమ చేతులతోనే పులిహోర కలుపుతూ, శుచిగా తయారు చేసి స్వామివారికి నివేదించి అనంతరం భక్తులకు ప్రేమతో వడ్డిస్తున్నారు. వారి చేతుల కదలికలో భక్తి, వారి ముఖంలో వినయం, వారి మాటల్లో కృతజ్ఞత కనిపిస్తుంటాయి. "మేము చేస్తున్నది చిన్న పనిడ చేయిస్తున్నది ఆ ఆంజనేయుడి సంకల్పమే. ఆయన సేవ చేయడం మా భాగ్యం" అని వారు వినమ్రంగా పేర్కొంటున్నారు. ఏ ఆర్భాటం లేకుండా, ప్రచారానికి దూరంగా సాగుతున్న ఈ సేవా యజ్ఞం భక్తుల ప్రశంసలను అందుకుంటోంది. మహిళా శక్తి భక్తి మార్గంలో నడిస్తే సమాజానికి ఎంతటి ఆదర్శంగా నిలుస్తుందో నీరజరమల సేవ స్పష్టంగా తెలియజేస్తోంది. నిజాంపేట్‌లో వీరి సేవ ఇప్పుడు భక్తి, నిస్వార్థతకు ప్రతీకగా మారింది.

## జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో "రెజోనన్స్" విజయ భేరి





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తాజాగా జే ఈ ఈ మెయిన్ 2026 సెషన్ 1 ఫలితాల్లో వరంగల్ రేజోనన్స్ చెందిన 13 మంది విద్యార్థులు 99 కంటే ఎక్కువ పర్సంటైల్ , 69 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన 141 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైన స్కోర్ సాధించి ఎప్పటిలాగే రేజోనన్స్ సత్తా చాటారు. బి. సాకేత్ రెడ్డి 260310653522 99.93 పర్సంటైల్,ఎస్. నాగ చైతన్య 260310339623 99.78,పి. కార్తికేయ 260310124476 99.76 ,ఎ. రితిక 260310041885 99.73,యం. సాయి కౌశిక్ 260310386378 99.70,జె. హర్షిత్ 260310757255 99.68,వై. సాత్విక 260310124456 99.65,యం. డి. అషార్ ఇక్బాల్ 260310405614 99.36,ఆర్. జయంత్ 260310262227 99.34,సి. హెచ్. సాయి వర్షిత్ 260310128622 99.21,జి. వర్ధిని 260310129007 99.18,ఎస్. ఆకార్ష్ 260310009384 99.15,యం. సాత్విక్ రెడ్డి 260310791306 99.02 పర్సంటైల్ సాధించారు. వీరే కాకుండా చాలా మంది రేజోనన్స్ వరంగల్ విద్యార్థులు జే ఈ ఈ అడ్వాన్స్డ్ పరీక్ష అర్హత పొందాటానికి అవసరమైన పర్సంటైల్ తో పాటు ప్రతిష్టత్మక యన్. ఐ. టి లలో సీట్లు సాధించడానికి కావాల్సిన పర్సంటైల్ సాధించారాని రేజోనన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులు వారి తలిదండ్రులను రేజోనన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఘన విజయం వెనక తమ విద్యార్థుల నిరంతర కృషి,తలిదండ్రుల ప్రోత్సాహం,తమ ఫ్యాకల్టీ బోధన సామర్థ్యం మరియు విద్యార్థుల పట్ల శ్రద్ధ దాగి ఉన్నాయని అభిప్రాయపడారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు మరియు వారి తలిదండ్రులు మాట్లాడుతూ రేజోనన్స్ యాజమాన్యం మరియు ఫ్యాకల్టీ అహర్నిశలు తమ వెంటే ఉండి తమకోసం శ్రమించి తాము విజయం సాధించేలా ప్రోత్సహించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేజోనన్స్ వరంగల్ ఛైర్మెన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,సి.ఎ.ఒ.లెక్కల రమ్యరాజి రెడ్డి,అకాడమీక్ డీన్ బి.యస్.గోపాలరావు కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థులు వారి తలిదండ్రులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వర కళ్యాణము చూతము రారండి

**- కాకునూర్ మహాలింగేశ్వర గుడిలో వైభవోత్సవం..**

**మాజీ జడ్పిటిసి విశాల్ శ్రవణ్ రెడ్డి దర్శనం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** శ్రీ మహాలింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆ జగన్మాత దేవదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వెలుగొందాలని కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు. కేశంపేట్ మండలం కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించి ఆ దేవదేవుని ఆశీర్వచనాలు పొందారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలుసేవాకార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్






**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 17:** తెలంగాణా రాష్ట్రకార్య సాధకుడు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా శివగల్ల మల్లయ్య సహకారం తో 4అంగన్వాడీ స్కూల్స్ లలో సుమారు 40మంది విద్యార్థులకు పలకలు,మ్యాట్ లు పంపిణి చేసిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ అనంతరం రామన్నపేట లో జరిగిన కేక్ కటింగ్ లో పాల్గొని, ప్రభుత్వఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గార్ధసు విక్రమ్ ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్లు వరికుప్పల స్వామి,యువనాయకులు సింగణబోయిన గణేష్, మందడి విధ్యాసాగర్ రెడ్డి, కాటపల్లి యాదయ్య, రాస వెంకటేశం, రవ్వ నర్సింహా,మందడి శ్రీధర్ రెడ్డి,రేపాక సత్తయ్య,ఈర్లపల్లి మల్లయ్య,సింగణబోయిన సత్యనారాయణ, సింగణబోయిన జంగయ్య, కంబాలపల్లి శ్రీశైలం, నల్ల రమేష్, సింగణబోయిన దశరద, గర్ధాస్ కరుణాకర్,నల్ల శివయ్య, రాజన్నగారి మురళి, నీరుడు నరేష్,గర్ధాస్ వెంకటేశం, కాటపల్లి మహేష్, చిన్నపాక సురేష్,బోనగిరి సంజీవ, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్,గర్ధాస్ సాయి, శ్యామల బాలరాజు, బాలు, సింగణబోయిన శ్రీను ,గడ్డం సాయి తదితరులు పాల్గొన్నారు.

## అవుతపురంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/పెద్ద వంగర మండలం ఫిబ్రవరి 17 :** మండలంలోని అవుతపురం గ్రామంలో నేడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కేక్ కట్ చేసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కెసిఆర్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు ప్రత్యేకంగా చిరస్థాయిగా నిలిచిపోతాయని, రైతుల సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు మరియు సంక్షేమ పథకాల అమలులో ఆయన నాయకత్వం ప్రముఖంగా నిలిచింది అని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆయన పేరును ప్రజలు గౌరవంగా ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటున్నారు. ముఖ్యంగా రైతు బంధు, విద్య, ఆరోగ్యం రంగాల్లో విస్తృత మార్పులు వచ్చాయి. కేసీఆర్ యొక్క డెవలప్‌మెంట్ దృష్టికోణం రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా ముందుకు నడిపించింది అని గుర్తు చేశారు. కొంతమంది ప్రతిపక్షాన వర్గాల పాల్గొనక పోయిన ప్రజల ఉత్సాహం మాత్రం ఏ మాత్రం తగ్గలేదు రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ గ్రామ ప్రజలు ఐక్యంగా జన్మదిన వేడుకల్ని విజయవంతంగా చేయడం విశేషం.

## భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఫిబ్రవరి 17:** మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల ఏసోబు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మృతుడి నివాసానికి చేరుకుని, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మృతుని ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట వేములపల్లి మాజీ ఎంపీపీ కర్ణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రసన్న రాబర్ట్, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, తదితరులు ఉన్నారు.

# విశాఖ ఆర్కే బీచ్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**● రాష్ట్రాలకతీతంగా గర్జించిన కెసిఆర్ ప్రభంజనం ● తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు ఘటిక అజయ్ కుమార్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రాల హద్దులు దాటి కెసిఆర్‌కు ఉన్న ప్రజాదరణకు ఈ వేడుకలు మరో నిదర్శనంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు గటిక అజయ్ కుమార్ కేక్ కట్ చేసి కెసిఆర్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రాజకీయ శక్తిగా మలిచిన నాయకుడు కెసిఆర్. ఆయన నాయకత్వం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తోంది. అని స్పష్టమైన రాజకీయ వ్యాఖ్యలు చేశారు.వేడుకల్లో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నెక్కొండ రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ,యువ నాయకులు గోపాగాని శ్రీకాంత్, తిప్పని సుభాష్ తో పాటు పెద్ద సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కెసిఆర్ అభిమానులు పాల్గొన్నారు. బీచ్ ప్రాంతమంతా కెసిఆర్ జిందాబాద్, తెలంగాణ గుండెచప్పుడు కెసిఆర్ నినాదాలతో హోరెత్తింది.

# తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జైత్రయాత్ర

**● కొడకండ్ల మండలంలో మిన్నంటిన సంబరాలు - రామన్నగూడెంలో పండుగ వాతావరణం**



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 17:** పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కొడకండ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.మున్సిపల్ చైర్మన్ గా తునశీ శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ ఎన్నిక కావడశీ జరిగింది. ఈ సంబరాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ కునుసోతు యాకూబ్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారు, ఝాన్సీ రెడ్డిగారు మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య గారి దిశానిర్దేశంలో నాయకులు, కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పనిచేసి ఈ అద్భుత విజయాన్ని సాధించారు. పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో, ధర్మం మరియు న్యాయం కాంగ్రెస్ వైపు ఉన్నందునే ఈ ఘన విజయం సాధ్యమైంది. ఈ విజయం కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారని చెప్పారు. రామన్నగూడెంలో జరిగిన ఈ వేడుకల్లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కునుసోతు సొమ్లు నాయక్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిట్టబోయిన సోమన్న మరియు వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు జిన్న శ్రీనివాస్ ,యాట అజయ్, వంపు శ్యామ్ రావు, ఎ.లక్పతి ఎ,రెడ్యా , ఎ.విమల వంపు రత్తయ్య ,నర్ర శోభ యూత్ కాంగ్రెస్ నాయకులు జిన్న శ్రీనివాస్ , యాట అజయ్, వంపు శ్యామ్ రావు సీనియర్ నాయకులు వేల్పుగొండ సోమ నరసయ్య ,యాట సత్తయ్య ఎ. గోపా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేయడం జరిగింది.

# వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం:వలిగొండ, ఫిబ్రవరి 17:** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలకు ముఖ్య అధితిగా పాల్గొన్న మొగిలిపాక అభివృద్ధి ప్రదాత శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి,గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,వార్డు సభ్యులు గంట భాస్కర్, మచ్చ అండాలు,పబ్బు వెంకటేష్,పబ్బు శిరీష బాలకృష్ణ, మచ్చ సునీత స్వామి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ ఉప సర్పంచ్ వెలిసోజు విష్ణు చారి,మాజీ ఉప సర్పంచ్ బీమనబోయిన నరసింహ,పాలసంగం మాజీ చైర్మన్ లు పబ్బు సత్తయ్య, మర్ల నర్సింహ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దసాని శేకర్ రెడ్డి,మచ్చ నవీన్,మొగిలిపాక దుర్గయ్య,పబ్బు నరసింహ,జక్కుల కిష్టయ్య,జడిగే సత్యరాములు,జడిగే బుచ్చయ్య,సింగం శంకరయ్య,జడిగే మల్లయ్యా, షేక్ హుస్సేన్ ,బీమనబోయిన మచ్చేందర్,సింగం మహేష్, గుండెపురి ఉపేందర్,జైజడిగే స్వామి, షేక్ ఖాసీం,మొగిలిపాక శామంత్, షేక్ అజిత్,జడిగే బన్నీ,మచ్చ సుధాకర్,షేక్ సోనూ మరియు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ జాతిపితా కేసీఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది..



# కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

**● తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయకేతనం -సురేష్ నాయక్**



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 17:** పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా ఈరోజు కొడకండ్ల మండలం బస్టాండ్ చౌరస్తాలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు టిఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అలజడులు సృష్టించి కాంగ్రెస్ పార్టీ ఓడించాలని ఎన్ని కుట్రలు పన్నిన పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో ధర్మం న్యాయం కాంగ్రెస్ వైపు నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో కొడకండ్ల మండలం నుండి ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు అందరూ యశస్విని రెడ్డి గారు మరియు ఝాన్సీ రెడ్డి గారి, వరంగల్ ఎంపీ కడియం కావ్య గారి ఆదేశాల మేరకు సమష్టిగా ప్రచారం నిర్వహించి, మండలానికి కేటాయించిన కౌన్సిలర్ వార్డులను గెలిపించడం జరిగిందని ఎందుకు కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ పేరుపేరునా అందరికీ సురేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తునం శ్రవణ్ కుమార్ గారికి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సోమ రజిని రాజశేఖర్ గారికి మరియు నూతన మున్సిపల్ పాలకవర్గానికి కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారి, వరంగల్ ఎంపీ కడియం కావ్య గార్ల నాయకత్వంలో రాబోయే ఏ ఎన్నికలైనా కొడకండ్లతో పాటు మొత్తం నియోజకవర్గం అంతట కాంగ్రెస్ జెండా ఎగురుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, కొడకండ్ల పట్టణ అధ్యక్షులు మశ్రం రవీందర్ గారు, సర్పంచులు,యాకు నాయక్ , కున్సోత్ యాకు నాయక్ సోనియా నరేష్ నాయక్ ముఖ్య నాయకులు, వెన్నం శ్రీనివాస్ ఐతరాజు రాజు ఏఎంసీ డైరెక్టర్లు, నాగరాజు, వెంకట్ రెడ్డి , వల్లబోజు రమేష్ ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ మధుసూదన్ యువజన అధ్యక్షులు కొడకండ్ల దూదిమెట్ల యాకేష్ యాదవ్ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# వలిగొండలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**● వలిగొండ పట్టణ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో....**



**తొలి అక్షరం:వలిగొండ, ఫిబ్రవరి, 17:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, సురకంటి వెంకట్ రెడ్డి వల్ల మల్ల కృష్ణ పడమటి మమత ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పల్సం రమేష్ గౌడ్ కొమురెల్లి సంజీవరెడ్డి కొండూరు వెంకటేష్ సర్పంచులు తాడూరి లలిత లింగస్వామి సోలిపురం జనార్దన్ రెడ్డి రాపోలు గోపి ఆవుల నరసింహ జడిగా బుచ్చయ్య మోటె జంగమ్మ లింగస్వామి బుడిగే లింగస్వామి, పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంతి కుమార్ యూత్ అధ్యక్షులు పల్సశీ రాజు సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ నాయకులు మోటే నరసింహ పబ్బు స్వామి ఓరుగంటి స్వామి కలుకూరి రాములు హరి శంకర్ గౌడ్ బలుగూరి నరేష్ రెడ్డి కాసుల పెద్దులు బొడ్డుపల్లి కృష్ణ కాసుల కృష్ణ కాశమల్ల శేఖర్, కూచిమల్ల నాగేష్, మల్లం నరేష్ బూడిద రాజు చెవ్వ వెంకటేశం బూడిద స్వామి పిట్టల కుమార్ ఉప్పలయ్య శేఖర్ పాపయ్య కార్యకర్తలు అభిమానులు తదితరు పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 17:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి గ్రామంలోని యువకులు పెద్దలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గత 15లలో కేసీఆర్ గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను గుర్తుకు చేసుకుంటూ వీధి వాడల తిరుగుతూ గ్రామ నడిబొడ్డున కేకు కట్ చేసి బాణాసంచా పేలుస్తూ ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను జరిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల అశోక్ మండల కార్యదర్శి కంభంపాటి శ్రీనివాసులు ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్ వార్డ్ మెంబర్స్ మేకల రాములుమాజీ ఎంపీటీసీ గాదె పారిజాత ముకుందశీ కునూరు. లక్ష్మమ్మ మాజీ సర్పంచ్ దోగిపర్తి. జానకి రాములు మాజీ ఉపసర్పంచ్ మామిడి పాండు రెడ్డి. మామిండ్ల .కుమార్ కాయ. యాదగిరి ఎడవెల్లి. బిక్షం యువజన నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# వరంగల్‌ను 'స్పేస్ ఎడ్యుకేషన్ హబ్'గా తీర్చిదిద్దడమే లక్ష్యం




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఫిబ్రవరి 28న వరంగల్ చరిత్రలో తొలిసారిగా 'ఇస్రో రుద్రమ ఎ.01' మోడల్ రాకెట్ ప్రయోగం – 'ఎక్స్‌ప్లోరా ప్రాజెక్ట్' నిర్వహించనున్నారు. నేషనల్ సైన్స్ డే (ఫిబ్రవరి 28) పురస్కరించుకుని వరంగల్ నగర చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఇస్రో స్పేస్ ట్యూటర్ మరియు ాుణ=ూ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్ సంయుక్త ఆధ్వర్యంలో, ాుణ=ూ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్, రిజిస్టర్డ్ ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి గారి ఆద్వర్యంలో కాకతీయ వీరనారి గౌరవార్థం "రుద్రమ =బుతీఖుఋ ఎ.01" గా నామకరణం చేసిన మోడల్ రాకెట్‌ను హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి గ్రౌండ్ వద్ద 'రుద్రమ' అనే మోడల్ రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా టెలిస్కోప్ ద్వారా నక్షత్ర వీక్షణను ఫిబ్రవరి 18 నుండి 27 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు భద్రకాళి ట్యాంక్ బండ్ వద్ద టెలిస్కోపులతో ఆకాశ వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులలో సైన్స్ మరియు అంతరిక్ష పరిశోధనలపై మక్కువ పెంచడం, వరంగల్‌ను 'స్పేస్ ఎడ్యుకేషన్ హబ్'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎన్ ఐ టి వరంగల్, కూడా సంయుక్త ఆధ్వర్యంలో 'ఎక్స్ ప్లోరా (జుశూరూ=ూ) ప్రాజెక్ట్' రూపకల్పన జరిగింది. నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో పాటు ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమ వివరాలను హనుమకొండ బాలస ముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశం లో ఈ వినూత్న ప్రయోగానికి సంబంధించిన సాంకేతిక అంశాలను, విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలను వివరించారు.

# బాధ్యతల తొలి రోజే సేవ కార్యక్రమం

- శ్రీనివాస కాలనీ హనుమాన్ దేవాలయానికి మైక్ సెట్ అందజేత
- విభేదాలను పక్కన పెడదాం... ప్రగతిని సాధిద్దాం
- 15వ వార్డు కౌన్సిలర్ మరియం బేగం సాధిక్ వెల్లడి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** ప్రజాసేవకు కొత్త అర్థం చెబుతూ 15వ వార్డు కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే మరియం బేగం సాదిక్ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. వార్డులోని హనుమాన్ దేవాలయం కు మైక్ సెట్‌ను విరాళంగా అందజేసి భక్తుల ప్రశంసలుఅందుకున్నారు. శ్రీనివాస కాలనీలో దేవాలయంలో మైక్ సెట్ కొరత ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి మైక్ సెట్‌ను అందించారు. దీంతో పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేడుకలు సౌకర్యవంతంగా నిర్వహించుకునే వీలు కలుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మరియం బేగం సాదిక్ మాట్లాడుతూ...విభేదాలను పక్కన పెట్టి కాలనీ అభివృద్ధే మన లక్ష్యం. ప్రజల సహకారంతో ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం. 15వ వార్డును ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నాం. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తామని స్పష్టం చేశారు. మనందరం ఒకటే కుటుంబం. మతాలు వేరు అయినా మనసులు కలిసే ఉంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ముస్లిం నాయకురాలిగా ఉండి హిందూ దేవాలయానికి సహాయం చేయడం నిజమైన సామరస్యానికి ప్రతీక అని, ఇది రాజకీయాలకంటే మానవత్వానికి పెద్దపీట వేయడమేనని కాలనీవాసులు ప్రశంసించారు.

# మీ సేవలు స్ఫూర్తిదాయకం

- జర్నలిస్ట్ కె.పి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు రమేష్,శంకర్,మహేష్,జగన్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** షాద్‌నగర్ పట్టణంలో ప్రముఖ సామాజిక సేవకులు, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న కె.పి దంపతులకు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా జర్నలిస్టులు వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టులు రమేష్,శంకర్, మహేష్,జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కె.పి కలం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ సమాజానికి మార్గదర్శకంగా మారి ఒదన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, పరిష్కార దిశగా కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. కుటుంబ జీవితం, సామాజిక బాధ్యతలు రెండింటినీ సమర్థంగా నిర్వహిస్తూ ఆదర్శ దంపతులుగా నిలుస్తున్న కె.పిశ్యామల దంపతులు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. మీ దాంపత్య జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమేష్, శంకర్ జగన్, రియాజ్, షకీల్ పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదంతోనే.... మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠం దక్కింది

**షాద్ నగర్ పట్టణ ప్రజలందరికీ ఓటర్ మహాశయులకు పాదాభివందనాలు**

**యువత ఎవ్వరు అధైర్య పడొద్దు... అండగా ఉంటా**

**కష్టపడ్డ ప్రతివాడికి మంచి గుర్తింపు లభిస్తుంది**

**దానికి తగిన ఓపిక సహనం అవసరం**

**ప్రజా సేవకే అంకితం.. వైస్ చైర్మన్‌గా మరింత కష్టపడతానని హామీ**

**మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ వెల్లడి.**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** షాద్‌నగర్ మున్సిపాలిటీ రాజకీయాల్లో యువ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచిన 14వ వార్డు కౌన్సిలర్, షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ తన విజయాన్ని ప్రజలకు అంకితం చేశారు. మీ ఆశీర్వాదంతోనే నాకు ఈ వైస్ చైర్మన్ బాధ్యత దక్కింది అంటూ ఓటర్లకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుంచి పోటీ చేసిన ఆయనకు ప్రజలు విశేష ఆదరణ చూపించారు. భారీగా 767 ఓట్ల మెజార్టీతో గెలిపించి, అనంతరం వైస్ చైర్మన్ పీఠం దక్కేలా చేసిన ఎమ్మెల్యే శంకరన్న కు, ఓటర్లందరికీ, పట్టణ ప్రజలకు పాదాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ విజయం నా ఒక్కరిది కాదు,ప్రతి కార్యకర్తది. నన్ను నమ్మి గెలిపించిన ప్రజల ఆశలు నెరవేర్చడమే నా ధ్యేయమన్నారు. యువత అధైర్య పడొద్దు... అండగా ఉంటా,కష్టపడితే తప్పకుండా గుర్తింపు వస్తుందని,విజయానికి ఓపిక, సహనం చాలా ముఖ్యం. పార్టీ కష్టపడిన ప్రతి ఒక్కరికీ అవకాశం ఇస్తుందని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ముఖ్యంగా తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకున్న ఏకైక ఏజెండా అని తెలిపారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నెరవేర్చేందుకు మరింత కష్టపడతానని హామీ ఇచ్చారు. ప్రజా ఆశీస్సులతో పదవి దక్కింది.... సేవతో రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు.

# బాల్య వివాహం సామాజిక నేరం: పసిమొగ్గలను చిదివేయకండి!

**ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ -జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్**




**తొలి అక్షరం/మాడుగులపల్లి/ ఫిబ్రవరి 17:** బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని సామాజిక కార్యకర్త కవిత పేర్కొన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో అశ్రిత స్వచ్ఛంద సంస్థ – జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో, మండల పరిషత్ శాఖల సహకారంతో పంచాయతీ కార్యదర్శులకు మరియు వార్డ్ మెంబర్లకు బాల్య వివాహ విముక్తి" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కవిత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాగుతున్న "100 రోజుల బాల్య వివాహ విముక్త భారత్" కాంపెయిన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను అరికట్టడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, ఎక్కడైనా వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే అడ్డుకోవాలని సూచించారు. నేటి ఆధునిక కాలంలో కూడా బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారుతున్నాయి. అజ్ఞానం, పేదరికం, మరియు సామాజిక ఆచారాల పేరుతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారు. బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రమాదాలు మరియు దుష్ప్రభావాలు: బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లీబిడ్డల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. చదువుకోవాల్సిన వయసులో ఇంటి బాధ్యతలు పెరగడం వల్ల వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుంది. చట్టపరమైన చర్యలు: బాల్య వివాహ నిరోధక చట్టం–2006 ప్రకారం, 18 ఏళ్ల లోపు అమ్మాయికి, 21 ఏళ్ల లోపు అబ్బాయికి పెళ్లి చేయడం నేరం. బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయి. పెళ్లి జరిపించే తల్లిదండ్రులు, పురోహితులు మరియు అతిథులపై కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. సమాచారం అందించండి:మీ పరిసరాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే కింది నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. చైల్డ్ లైన్ నెంబర్ :1098 పోలీస్ హెల్ప్ లైన్: 100 చేయగలరు. సోషల్ వర్కర్ కవితతో పాటు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మీ విజయం... యువశక్తికి ఆదర్శం

- 3 వార్డు కౌన్సిలర్ నందరం అశోక్ గెలుపు...యువతకు కొత్త ఊపు
- మీ గెలుపు యువతకు ఆదర్శనీయం. యువ నేత నర్సప్పగూడ 8వ వార్డు నెంబర్ మెండె కృష్ణ యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు కౌన్సిలర్‌గా నందారం అశోక్ సాధించిన విజయం యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపిందని,యువ నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని యువ నేత మెండె కృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నందిగామ మండలం నర్సప్పగూడ 8వ వార్డు సభ్యుడు కృష్ణ యాదవ్ అశోక్‌ను శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మీ గెలుపు యువతకు ఆదర్శనీయం. సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలి. అశోక్ విజయం అందుకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్ నందారం అశోక్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధే నా లక్ష్యం. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని,పారదర్శకంగా పనిచేస్తాను. యువత ఆశలకు తగ్గట్టుగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెండె మహేష్, అష్రఫ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కలిశారు. షాద్ నగర్ చైర్మన్,వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డితో కలసి పలు అంశాలను చర్చించారు.

# దంపతులారా వర్ధిల్లండి..

- కెపి దంపతులకు యువ నాయకుడు కేకే కృష్ణ, ఇతర నాయకుల వార్షికోత్సవ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** జర్నలిస్టుగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కేపీ, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా నిరుపేదలకు సేవలు అందిస్తున్న ఆయన సతీమణి శ్యామల సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని యువ నాయకుడు కేకే కృష్ణ ఆకాంక్షించారు. వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇంటికి వెళ్లి వారిని సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ దంపతులు ఇద్దరు ఎప్పటికీ ఇలాగే సంతోషంగా ఉండాలని అన్నారు. యువ నాయకులు సాజిద్, రవి, శివ, శ్రీను, ప్రేమ్, శ్రవణ్, ప్రకాష్, చిరుత తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుడు చందూలాల్ గెలుపు ఎంతో ఆనందం

- సీనియర్ జర్నలిస్ట్ కేపి
- చందులాల్ తదితరులను సన్మానించిన కేపీ

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 17:** చిన్ననాటి మిత్రుడు ఒకే తరగతి గదిలో చదువుకున్న నా మిత్రుడు జమాల్పూర్ చందులాల్ సతీమణి సంతోషి బాయి గెలుపు తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని సీనియర్ జర్నలిస్టు కేపీ అన్నారు. మంగళవారం సియో జర్నలిస్ట్ కేపీని ఆయన స్వగృహంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన 18 వ వార్డు కౌన్సిలర్ భర్త కాంగ్రెస్ నాయకుడు జమాల్పూర్ చందు లాల్ ఆయన సోదరుడు జర్నలిస్టు అరుణ్ తదితరులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా చందులాల్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం కెపి వివాహ వార్షికోత్సవ సందర్భంగా చందూలాల్ స్వీట్లు తినిపించారు.



# వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!



ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది. ఫలితంగా, ప్రపంచ కప్2026లో ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటిబాటపట్టింది. గతంలో, 2009 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయింది. జింబాబ్వే తొలిసారిగా ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకుంది. గతంలో, జింబాబ్వే ప్రపంచ కప్ 2022 లో సూపర్ 12 దశకు చేరుకుంది.

### వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్

### సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే

టీ0 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే–ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ౨20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే–ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే,



# స్మృతి మంధానకు మరో అవార్డు

టీమ్ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్ఠాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. 2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు. అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది. బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు.



# టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీలు

టీ20 ప్రపంచ కప్ 2026లో తొలి సెంచరీ శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక చేశాడు. ఆస్ట్రేలియాతో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్ లో నిస్సాంక కేవలం 52 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ బలమైన ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ వల్ల శ్రీలంక 18 ఓవర్లలోనే 182 పరుగుల భారీ లక్ష్యాన్ని సాధించింది. నిస్సాంక ఇన్నింగ్స్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీలలో ఒకటిగా నిలిచింది. ఇంతకు ముందు కూడా టీ20 ప్రపంచ కప్‌లో చాలా మంది బ్యాట్స్ మెన్ తుఫాను ఇన్నింగ్స్ ఆడుతూ సెంచరీలు సాధించి తమ జట్లకు విజయాలు అందించారు. అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్ మన్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతనడు 2016 లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 48 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. 2007లో జరిగిన మొదటి క్రిస్ గేల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 50 బంతుల్లో సెంచరీ చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 117 పరుగులు చేసి ౨20 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాట్స్ మన్ గా నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్కల్లమ్ 2012లో జరిగిన ౨20 ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచులో 51 బంతుల్లో సెంచరీ సాధించాడు.

# చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!



టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు. టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించుకోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆదే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు. ప్రతిష్ఠాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025–26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరపున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు. కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012–13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండో సారి. మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది. దేశవాళీ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో బెంగాల్ తరపున బరిలోకి దిగిన షమీ.. ఈ సీజన్‌లో 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడు.

# సీఈఓ, మెంటార్, భాగస్వామిగా గంభీర్‌కు ఆఫర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ నుంచి అనూహ్యమైన ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఒక నివేదిక ప్రకారం.. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం గంభీర్‌ను తమ జట్టుకు సీఈఓగా, మెంటార్‌గా, అలాగే భాగస్వామిగా నియమించుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంభీర్, ఈ ఆఫర్ పట్ల సానుకూలంగా స్పందించే అవకాశం చాలా తక్కువ. 2008 ఐపీఎల్ ఛాంపియన్ అయిన రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంలో త్వరలో కీలక మార్పులు జరగనుండగా, కొత్తగా చేరబోయే వాటాదారుల్లో ఒకరు గంభీర్‌కు ఫ్రాంచైజీలో 2 నుంచి 3 శాతం ఈక్విటీ వాటా ఇవ్వడానికి ముందుకొచ్చారు. కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల విజయాల్లో గంభీర్ పోషించిన కీలక పాత్రే ఈ భారీ ఆఫర్‌కు కారణమని తెలుస్తోంది. అయితే నిబంధనల రీత్యా ఇది సాధ్యపడకపోవచ్చు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా రెండు సార్లు టైటిల్ అందించిన గంభీర్, మెంటార్‌గానూ మరో టైటిల్ గెలుచుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరపున రెండు సీజన్ల పాటు మెంటార్‌గా పనిచేసి, ఆ జట్టును ప్లేఆఫ్స్ వరకు తీసుకెళ్లారు. ఐపీఎల్‌లో ఆయనకు ఉన్న అపార అనుభవం, విజయాల రికార్డును దృష్టిలో ఉంచుకుని రాజస్థాన్ రాయల్స్ కొత్త యాజమాన్యం ఈ ప్రతిపాదన తెచ్చింది. వాటాతో పాటు అత్యున్నత పదవులు కట్టబెట్టేందుకు వారు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.



# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషమం..



పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ లెజెండ్ ఇమ్రాన్ ఖాన్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం కదిలి వచ్చింది. జైలులో ఉన్న ఆయనకు సరైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్రికెట్ దిగ్గజాలంతా కలిసి ఓ ఉమ్మడి లేఖను విడుదల చేశారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ చూపు కోల్పోయారనే వార్తలు క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇమ్రాన్ ఖాన్‌కు సరైన వైద్య చికిత్స అందచేయాలని విజ్ఞప్తి చేసిన దిగ్గజ క్రికెటర్లలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఉన్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. దిగ్గజ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి కనబర్చారు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్, లెజెండరీ ఓపెనర్ గవాస్కర్ ఇద్దరూ ఇమ్రాన్ ఖాన్ హక్కులను కాపాడాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 17న విడుదల చేసిన ఈ అధికారిక లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాజీ కెప్టెన్లు సంతకాలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ చూపు దెబ్బతింటున్న నేపథ్యంలో.. 'ఆయన కోరుకున్న నిపుణులైన వైద్యులతో తక్షణమే మెరుగైన చికిత్స అందించాలి.

# కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్

భారత సంతతికి చెందిన కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. కేవలం 58 బంతుల్లోనే యువరాజ్ సెంచరీ నమోదు చేశాడు. ఫలితంగా 19 సంవత్సరాల 141 రోజులు వయసులోనే టీ20 వరల్డ్ కప్‌లో సెంచరీ చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ పాకిస్థాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ పేరిట ఉండేది. అతడు 22 సంవత్సరాల 127 రోజుల వయసులో టీ20 వరల్డ్‌కప్‌లో శతకం బాదాడు. యువరాజ్ సమ్రా 2006లో కెనడాలోని బ్రాంప్టన్‌లో జన్మించాడు. అతడి తండ్రి బల్జిత్ సింగ్ సమ్రా కొన్నేళ్ల క్రితం భారత్ నుంచి వెళ్లి కెనడాలో స్థిరపడ్డారు. అయితే, బల్జిత్‌కు క్రికెట్ అంటే ఇష్టం. కొన్ని స్థానిక లీగ్ గేమ్స్‌లో కూడా ఆడాడు.



# మలయాళంలో తొలి అడుగు


## సినిమాల్లోకి ఖుష్బూ కూతురు..



ఒకప్పటి స్టార్ హీరోయిన్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ కుమార్తె అవంతిక సుందర్ వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. ఆమె మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి చిత్రానికి 'ఆరంభం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇటీవలే త్రిశూర్‌లోని చావక్కాడ్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 35 ఏళ్ల క్రితం 1991లో ఖుష్బూ సైతం మోహన్ లాల్ సరసన 'అంకుల్ బన్' అనే మలయాళ చిత్రంతోనే ఆ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇప్పుడు ఆమె కూతురు అవంతిక కూడా తల్లి బాటలోనే నడవడం విశేషం. ఈ కొత్త చిత్రంలో అవంతిక 'ఆరతి' అనే పాత్రలో కనిపించనున్నారు. సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్టూడియో బెల్లారూహ్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఇందులో ఇంద్రన్స్, విజయరాఘవన్, అల్తాఫ్ సలీం, కళాభవన్ షాజోన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను మలయాళంతో పాటు తమిళంలోనూ విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. గోపీ సుందర్ సంగీతం, అజయ్ విన్సెంట్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కున్నంకుళం, చావక్కాడ్ పరిసర ప్రాంతాల్లో వేగంగా జరుగుతోంది.

# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజా స్వరాలు దశాబ్దాలుగా సినీ ప్రపంచాన్ని, అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఆయన సొంత పాటలపై హక్కుల కోసం జరుగుతున్న చట్టపరమైన పోరు ఇప్పుడు కీలక మలుపు తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు తాజాగా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇళయరాజాకు ప్రతికూలంగా మారాయి. 1976 నుంచి 2001 మధ్య కాలంలో ఇళయరాజా సంగీతం అందించిన 134 సినిమాల ఆడియో హక్కులు ప్రముఖ ఆడియో సంస్థ 'సరిగమ'కే చెందుతాయని కోర్టు స్పష్టం చేసింది. నాటి చిత్ర నిర్మాతలు ఈ హక్కులను శాశ్వతంగా సరిగమకు అమ్మేశారని, కాపీరైట్ చట్టం ప్రకారం ఇళయరాజాకు యాజమాన్య హక్కులు లేవని జస్టిస్ తుషార్ రావు గెడేలా తీర్పు ఇచ్చారు. ఈ వివాదం 'ఎప్ ఇనియా పొన్ నిలవే' వంటి ఆల్‌టైమ్ హిట్ సాంగ్‌తో మొదలైంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ఇళయరాజా అనుమతులు ఇవ్వగా సరిగమ సవాల్ చేసింది. "నిర్మాత వద్ద వేతనం తీసుకుని కంపోజ్ చేసిన పాటలపై హక్కులు నిర్మాతకే చెందుతాయి. ఈ క్రమంలో ఆ హక్కులు సరిగమకు బదిలీ అయ్యాయి" అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై అప్పీల్ చేసే అవకాశాన్ని ఇళయరాజాకు కోర్టు కల్పించింది.

# చిన్న సినిమాకు అదిరిపోయే కలెక్షన్లు



టాలీవుడ్‌లో కంటెంట్ ఆధారిత ప్రేమ కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. ఆ జాబితాలో తాజాగా చేరిన చిత్రం కపుల్ ఫ్రెండ్లీ. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లతో దూసుకెళ్తోంది. రిలీజైన మొదటి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 5.42 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించడం ద్వారా ఈ సినిమా తన సత్తాను చాటుకుంది. ఒక చిన్న సినిమాకు రూ. 5.42 కోట్ల గ్రాస్ అంటే చిన్న విషయమేమీ కాదు. ఈ మూవీలో సెన్సిటివ్ లవ్ స్టోరీని ఆధునిక సంబంధాల నేపథ్యంలో చూపించిన విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా థియేటర్లకు రప్పించడంలో కపుల్ ఫ్రెండ్లీ విజయవంతమైంది. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్, నేచురల్ యాక్టింగ్, మ్యూజిక్..ఇవన్నీ సినిమాకు బలంగా నిలవగా, ఈ మూవీకి ఇండస్ట్రీలోకి పలువురు ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపించడం విశేషం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ లాంటి సెలబ్రిటీలు కపుల్ ఫ్రెండ్ టీమ్‌ను అభినందించడం ఈ మూవీకి మరింత బజ్ ను తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించగా, అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.

# ఆరోగ్య సమస్యల వల్ల సినిమాలకు దూరమయ్యా



రంగుల ప్రపంచంలో బతికే చాలా మంది సినీ సెలబ్రిటీల జీవితాలు అందరూ అనుకున్నంత కలర్ ఫుల్ గా ఏమీ ఉండవు. చాలా మంది సెలబ్రిటీల జీవితాల్లో ఏదో ఒక వెలితి, విషాదం, అసంతృప్తి ఉంటాయి. చాలా మంది వీటిని బయటపెట్టుకోవడానికి ఇష్టపడరు. కొందరు మాత్రం తమ అనుభవాలను ధైర్యంగా పంచుకుంటారు. అలాంటి వారిలో రేఖ వేదవ్యాస్ ఒకరు. 2001లో విడుదలైన 'ఆనందం' సినిమాతో రేఖ ఒక ఊపు ఊపింది. తన క్యూట్ లుక్, నటనతో ఆమె ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. తెలుగుతో పాటు, కన్నడ, తమిళ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్నేళ్ల తర్వాత ఆమెకు వరుసగా పరాజయాలు ఎదురు కావడంతో ఆమె క్రమంగా కనుమరుగు అయింది. 2012 తర్వాత ఆమె టాలీవుడ్ లో కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన జీవితంలో దాగి ఉన్న కష్టాలు, ఆరోగ్య సమస్యలు, పెళ్లి ఆలోచనలు... ఇవన్నీ చాలా ఓపెన్‌గా, భావోద్వేగంగా పంచుకుంది. గత కొన్నేళ్లుగా శారీరకంగానూ, మానసికంగానూ చాలా కుంగిపోయానని, ఆరోగ్య సమస్యల వల్లే సినిమాలకు దూరమయ్యానని రేఖ ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లి విషయంలో మొదట్లో ఆసక్తి లేకపోయినా... తర్వాత మనసు మారి పెళ్లి చేసుకోవాలనుకున్నానని చెప్పింది. కానీ తన ఆరోగ్య పరిస్థితిని చూసి ఎవరూ ముందుకు రాకపోవడం బాధ కలిగించిందని భావోద్వేగంగా తెలిపింది. "తొందరపడి పెళ్లి చేసుకుని విడాకుల వరకు వెళ్లే బంధాల కంటే... ఆలస్యమైనా మంచి సంబంధం రావాలని ఆశిస్తున్నాను" అని చెప్పింది. ఇండస్ట్రీ ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని... ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నానంటే అది దేవుడి దయేనని వ్యాఖ్యానించింది.

# ఆ అనుభవం ఇప్పుడు పనికొచ్చింది



వరుస ప్రయోగాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుహాస్ ఇప్పుడు పూర్తి స్థాయి వినోదాత్మక పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం హే బల్‌వంత్ ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమవుతోంది. మొదట హే భగవాన్ పేరుతో ప్రారంభమైన ఈ సినిమాకి సెన్సార్ సూచనల మేరకు టైటిల్‌ను మార్చారు. భగవాన్ అనే పదానికి ధార్మిక అర్థం వచ్చే అవకాశం ఉందని భావించి, కథా కాన్సెప్ట్‌ను పరిగణనలోకి తీసుకుని హే భగవంత్ గా డిసైడ్ చేసినట్టు సుహాస్ తెలిపారు. చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న సుహాజ్ తాజాగా మీడియా ముందుకొచ్చి ఈ సినిమా గురించి, తన నెక్స్ట్ ప్రాజెక్టుల గురించి పలు విషయాలను వెల్లడించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి కలిసి సమర్పిస్తున్న ఈ సినిమాలో శివానీ నగరం హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పూర్తి స్థాయి అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ తన కెరీర్‌లోనే ఫాస్ట్ గా పూర్తైన సినిమా అని సుహాస్ వెల్లడించారు.

చిన్నప్పటి నుంచే బిజినెస్ చేయాలని కలలు కనే ఓ యువకుడి కథే ఈ సినిమా అని, తండ్రి వ్యాపారాన్ని టేకప్ చేయడానికి ప్రయత్నించే సమయంలో ఎదురయ్యే సంఘటనలే కథకు మూలంగా ఉంటాయని, ఎంటర్టైన్మెంట్ తో పాటు ఎమోషన్స్ కు కూడా చోటు ఇచ్చిన ఈ కథ తనను వెంటనే ఆకట్టుకుందని సుహాస్ అన్నారు. సినిమా తాము ఊహించిన దానికంటే వంద రెట్లు బాగా వచ్చిందని, ఈ సినిమా తనకు సక్సెస్ ను అందిస్తుందని నమ్ముతున్నట్టు సుహాస్ చెప్పారు.

# సౌత్ నుంచి వచ్చానని తక్కువగా చూశారు

సౌత్ సినీ ఇండస్ట్రీలో పేరు ప్రతిష్టలు సంపాదించిన తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ కూడా సత్తా చాటాలని చాలా మంది నటీనటులు అనుకుంటూ ఉంటారు. కానీ ఒక ఇండస్ట్రీ నుంచి మరో ఇండస్ట్రీకి వెళ్లినప్పుడు ఎవరికైనా అక్కడి పరిస్థితులు, పని చేసే విధానం, వాతావరణం ఎప్పుడూ సులభంగా అనుకూలించవు. ఈ నేపథ్యంలోనే సౌత్ నుంచి నార్త్ కు వెళ్లిన వాళ్లు పలు ఇబ్బందులు పడుతుంటారు. బాలీవుడ్ లో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి ఇప్పటికే పలువురు కామెంట్స్ చేయగా, తాజాగా రెజీనా కసాండ్రా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడి చర్చల్లో నిలిచారు. దశాబ్దానికి పైగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన రెజీనా, 2019లో ఏక్ లడకీ కో దేఖా తో ఐసా లగా అనే సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. బాలీవుడ్ లో తన ప్రయాణం తాను ఊహించినంత సులభంగా సాగలేదని, హిందీ భాషపై తాను పూర్తి పట్టు కలిగి ఉన్నా, మాట్లాడటంతో పాటూ హిందీ రాయగలిగినా, వేరే సినిమాల్లో ఇతర హీరోయిన్లలాగా తాను డబ్బింగ్ ఆర్టిస్టులను వినియోగించుకోకపోయినా, తన డబ్బింగ్ తానే స్వయంగా చెప్పుకున్నప్పటికీ, బాలీవుడ్ లో తాను పూర్తిగా కలిసిపోయాననే ఫీలింగ్ కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సౌత్ నుంచి వచ్చిన నటిగా తనను కొందరు వేరేలా చూశారని, తన నేపథ్యాన్ని తక్కువ చేసి చూసిన సందర్భాలు కూడా ఎదురయ్యాయని రెజీనా తెలిపారు. కొందరి ప్రవర్తన, మాట్లాడే తీరు తనను అసౌకర్యానికి గురి చేసిందని, అవన్నీ తనను ఒక బయటి వ్యక్తిలా చూపించేవని, వేరే పరిశ్రమ నుంచి వచ్చానని భావించి కొందరు తనను దూరంగా పెట్టారని కూడా రెజీనా వ్యాఖ్యానించారు.

అయితే బాలీవుడ్ మొత్తం అలాంటిదే కాదని కూడా రెజీనా ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. అందరూ ఒకేలా ఉండరని, తనకు మద్దతుగా నిలుస్తూ, గౌరవించిన వాళ్లు కూడా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కొత్త వాతావరణం, కొత్త పని విధనం, కొత్త వ్యక్తులతో కలిసి వర్క్ చేయడం మొదట్లో భయాన్ని, టెన్షన్ ను కలిగించిందని చెప్పిన రెజీనా, పని చేసిన ప్రతీ ఇండస్ట్రీలోనూ తాను సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

ఒకసారి ఒక రకమైన పాత్రలో కనిపిస్తే, అదే ఇమేజ్ పడిపోతుందని, ఇండస్ట్రీలో మహిళల విషయంలో ఇదెక్కువగా కనిపిస్తుందని, అందుకే కమర్షియల్ సినిమాలకే పరిమితమవకుండా, విభిన్న పాత్రలు చేయాలనే తపన తనలో ఎప్పుడూ ఉంటుందని ఆమె చెప్పారు. 16 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ను స్టార్ట్ చేసిన రెజీనా, ఇప్పుడు 35 ఏళ్ల వయసులో తన అనుభవాలతో ఎంతో నేర్చుకున్నట్టు చెప్తున్నారు.

ఇండస్ట్రీలో ఉండటం అంత ఈజీ కాదని, తాను చాలా కూల్ పర్సన్ అయినప్పటికీ కొన్నిసార్లు మనసులోని అనుభవాలు మనపై ప్రభావం చూపుతాయని, నేర్చుకుంటూ, మర్చిపోతూ, మళ్లీ నేర్చుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నానని రెజీనా చెప్పుకొచ్చారు. మొత్తానికి రెజీనా ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, టాలెంట్ కు లిమిట్స్ ఉండవని ప్రూవ్ చేస్తున్నారు.

